ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
బుధవారం
26 మార్చి
2025





# ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీల ఎన్నిక






**నకిరేకల్ :** నకిరేకల్ మండల పట్టణ యువ జన మహిళా విభాగ్ ఎన్నికలు స్థానిక వైశ్యా భవన్ లో జరిగాయి మండల పట్టణ అధ్యక్షులు బ్రహ్మదేవర రామ్మోహన్ వీర్లపాటి నరసింహారావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయా కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల నూతన అధ్యక్షునిగా గజ్జల రామకృష్ణ పట్టణ అధ్యక్షునిగా వీరవెల్లి రఘునాథ్ యువజన విభాగం అధ్యక్షునిగా కందగట్ల సంతోష్ మహిళా విభాగం అధ్యక్షురాలిగా రేపాల కళ్యాణి తోపాటు అన్ని విభాగాలకు కార్యదర్శి కోశాధికారి ఇతర పదవులను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు కోటగిరి దైవాధీనం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శెట్టి శ్రీనివాస్ నల్లగొండ శ్రీనివాస్ మాజీ మార్కెట్ చైర్మన్ సోమ యాదగిరి శివాలయం చైర్మన్ ఉప్పల రమేష్ సంఘం నాయకులు మంచుకొండ సోమయ్య మురారిశెట్టి కృష్ణమూర్తి వీర్లపాటి జానయ్య బోనగిరి వెంకటేశ్వర్లు బ్రహ్మదేవర రమేష్ బ్రహ్మదేవర రామకృష్ణ ఉప్పల సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీలక్ష్మీనారసింహుడికి 'లక్షపుష్పార్చన'




యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: ఏకాదశి పర్వదినం సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో మంగళవారం లక్ష్మీనారసింహులకు లక్షపుష్పార్చన పూజను ఆలయ అర్చకులు వైభవంగా నిర్వహించారు. బంగారు ఆభరణాలతో స్వామిఅమ్మవార్లను సర్వాంగ సుందరంగా అలంకరించి.. ప్రధానాలయ ముఖ మంటపంలో స్వర్ణవేదికపై అధిష్టింపజేసి లక్షపుష్పార్చన కైంకర్యాన్ని నయనానందకరంగా చేపట్టారు. ప్రత్యేకంగా తెప్పించిన పూలతో స్వామిఅమ్మవార్లను అర్చించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాస్కర్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరోవైపు ఆలయంలో నిత్య పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఉదయం సుప్రభాతంతో మొదలై రాత్రి పవళింపుసేవతో ముగిశాయి. ఇక భక్తులు జరిపించిన పలు రకాల పూజలు, నిత్య కైంకర్యాల ద్వారా మంగళవారం ఆలయానికి రూ.22,79,976 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఆఫీసర్లు వెల్లడించారు.


# 35 సవరణలకు అనుమతి

## లోక్‌సభలో ఫైనాన్స్ బిల్లుకు ఆమోదం

**న్యూఢిల్లీ, మార్చి 25:** ఆన్ లైన్ ప్రకటనలపై 6 శాతం డిజిటల్ పన్నును రద్దు చేయడంతో పాటు 35 ప్రభుత్వ సవరణలతో ఫైనాన్స్ బిల్లు 2025ను లోక్ సభ ఆమోదించింది. దీంతో బడ్జెట్ ఆమోదం పక్రియ లోక్‌సభలో పూ-ర్తయింది.ఇక రాజ్యసభలో ఫైనాన్స్ బిల్లు పై చర్చ జరగనున్నది. రాజ్యసభ కూడా ఆమోదిస్తే 2025-26 బడ్జెట్ ఆమోదం పక్రియ పూర్తయినట్లే.. 2025 ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరానికి కేంద్రం స్పాన్సర్ చేస్తున్న పథకాలకు రూ 5,31,850.21 కేటాయించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ కేటాయింపు రూ. 4,15,356.25 కోట్లు-మాత్రమే. కేంద్ర ప్రభుత్వ రంగ పథకాలకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 16.29 లక్షల కోట్లు- కేటాయించారు. కొత్త ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాల వాటా, గ్రాంట్లు-, రుణాలు, కేంద్రం ప్రాయోజిత పథకాల కింద విడుదల చేసే మొత్తంతో సహా రాష్ట్రాలకు బదిలీ అయ్యే నిధులు రూ. 25,01,284 కోట్లు-. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటు- 4.4శాతంగా అంచనా వేస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటు- 4.8 శాతంగా అంచనావేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో స్థూల జాతీయ ఉత్పత్తి (జిడిపి) రూ. 3,56,97,923 కోట్లు-గా అంచనా వేశారు. జాతీయ గణాంక సంస్థ విడుదల చేసిన ఈ ఆర్థిక సంవత్సరానికి సవరించిన అంచనాల ప్రకారం జిడీపీ రూ. 3,24,11,406 కోట్లు-. అంటే కొత్త ఆర్థిక సంవత్సరంలో జిడిపీ 10.1 శాతం ఎక్కువగా ఉంటుందని అంచనా.

# సమగ్ర వేతన ఒప్పందం కోసం సీఐటీయూని బలపర్చండి

## ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకాష్ గౌడ్



**యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:** ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ కంపెనీలో ఈ నెల 29న జరగనున్న కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికలలో హెచ్ఎంఎస్, ఐఎన్టీయూసీ, టీఎన్టీయూసీ కార్మిక సంఘాలు బలపరిచిన సీఐటీయూ సంఘాన్ని గెలిపించాలని ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకాష్ గౌడ్ కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరులోని ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ కంపెనీ ఆవరణలో కార్మికులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో కంపెనీలో గుర్తింపు సంఘంగా ఉన్న బీఎంఎస్.. కంపెనీ యాజమాన్యంతో లోపాయికారి ఒప్పందం చేసుకుని కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో బీఆర్ఎస్ కార్మిక విభాగం నాయకునిగా పనిచేసిన వట్టిపల్లి వెంకటయ్య అనే కార్మికుడు రోడ్డు ప్రమాదంలో చనిపోగా.. న్యాయం చేయకపోగా, మృతుడి కుటుంబానికి మద్దతుగా ఆందోళన చేసిన తోటి కార్మికులపై కేసులు పెట్టించారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ కేవీ గౌరవ అధ్యక్షుడుగా ఉన్న డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి.. మృతుడి ఫ్యామిలీకి న్యాయం చేయకపోగా చట్టపరంగా రావాల్సిన బెనిఫిట్స్ కూడా ఇప్పించలేకపోయారని మండిపడ్డారు. గొంగిడి మహేందర్ రెడ్డికి కార్మిక చట్టాలపై అవగాహన లేకపోవడంతో.. కార్మికులకు ఎంతగానో ఉపయోగపడే పీఎఫ్ సీలింగ్, ఈడీఐఎల్, బోనస్ వంటి బెనిఫిట్స్ లో కోతలు పెట్టి కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక వర్గానికి సమగ్రమైన వేతన ఒప్పందం చేసి, గత వేతన ఒప్పందాలలో కోల్పోయిన హక్కులను తిరిగి పునరుద్ధరించేందుకు.. రానున్న గుర్తింపు ఎన్నికలలో సీఐటీయూ సంఘాన్ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ గౌరవ అధ్యక్షులు సుడుగు జీవన్ రెడ్డి, సీఐటియూ ప్రధాన కార్యదర్శి చెక్క రమేష్, హెచ్ఎంఎస్ నాయకులు కర్రె సత్యనారాయణ, ఐఎన్డీయూసీ ప్రధాన కార్యదర్శి పాపకారి రాజిరెడ్డి, టీఎన్టీయూసీ నాయకులు రేగు బాలనర్సయ్య తదితరులు ఉన్నారు.

# గుట్టలో మితి మీరిన కాంగ్రెస్ ఆగడాలు

**ప్రజాప్రభుత్వమంటే ప్రశ్నించే ప్రతిపక్షాలపై కేసులు పెట్టడమా.?**

**యాదగిరిగుట్ట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య**



**యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:** ప్రజా ప్రభుత్వమంటే ప్రజల తరఫున ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాలపై కేసులు పెట్టి బెదిరించడమా.? అని యాదగిరిగుట్ట మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య ప్రశ్నించారు. మంగళవారం యాదగిరిగుట్టలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి యాదగిరిగుట్టలో కాంగ్రెస్ నాయకుల ఆగడాలు మితిమీరిపోయాయని, ఏ వ్యాపారం చేయాలన్నా కాంగ్రెస్ నాయకులకు ముడుపులు చెల్లించాల్సి వస్తోందన్నారు. యాదగిరిగుట్టలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంక్ ఓనర్ ను కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్లు ముక్కెర్ల మల్లేష్ యాదవ్, గుండ్లపల్లి భరత్ గౌడ్ రూ.5 లక్షలు డిమాండ్ చేశారని ఆరోపించారు. దీనిపై స్పష్టత ఇవ్వాలని ప్రశ్నించిన బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ పై పోలీసులతో కాంగ్రెస్ నాయకులు కేసు పెట్టడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ నాయకులపై వస్తున్న ఆరోపణలపై స్పష్టత ఇచ్చి నిజాయితీ నిరూపించుకోకుండా.. ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకులపై కేసులు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ఇటీవల యాదగిరిగుట్టలో ఓ మార్వాడీ వ్యాపారి రూ.10 కోట్లతో ఉడాయించడంలో కూడా తెరవెనుక కాంగ్రెస్ నాయకులే ఉన్నారని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారని తెలిపారు. పరార్ అయిన మార్వాడీ వ్యాపారి నుండి కాంగ్రెస్ నాయకులకు పెద్దమొత్తంలో ముడుపులు ముట్టాయని, అందుకే రెండు రోజుల్లో మార్వాడీని పట్టుకుంటామని చెప్పిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.. మార్వాడీ పరారై నెలలు గడుస్తున్నా ఎందుకు పట్టుకోలేకపోయారని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల ఆగడాల కారణంగా యాదగిరిగుట్టలో వ్యాపారం చేయాలంటేనే వ్యాపారస్తులు భయపడుతున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, కాంగ్రెస్ నాయకుల అరాచకాలపై ఊరూరా తిరిగి ప్రచారం చేసి, దోషిగా నిలబెడతామని హెచ్చరించారు. ఇకనైనా కాంగ్రెస్ నాయకులు తమ ఆగడాలను బంద్ చేయాలని, లేకపోతే రానున్న రోజుల్లో ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, మున్సిపల్ కోఆప్షన్ మాజీ సభ్యుడు సయ్యద్ బాబా, మండల నాయకులు పేరబోయిన సత్యనారాయణ, శారాజీ రాజేష్, గడ్డం చంద్రం, నరసింహారెడ్డి, రాజు, చిరంజీవి, వెంకటేష్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

# ప్రతిపక్షాల ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధం.!

## యాదగిరిగుట్ట మాజీ ఉప సర్పంచ్ భరత్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మల్లేష్ యాదవ్



**యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:** యాదగిరిగుట్టలో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, కాంగ్రెస్ నాయకులపై ప్రతిపక్ష పార్టీల నాయకులు చేస్తున్న ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధమని, ప్రతిపక్షాలు సిద్ధమా.? అని యాదగిరిగుట్ట మాజీ ఉప సర్పంచ్ గుండ్లపల్లి భరత్ గౌడ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్ సవాల్ విసిరారు. యాదగిరిగుట్టలో మంగళవారం వారు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భూదందాలకు పాల్పడుతుంటే, మరోవైపు కాంగ్రెస్ నాయకులు వ్యాపారుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని బీఆర్ఎస్, బీజేపీ నాయకులు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదన్నారు. అదేవిధంగా ఓ పెట్రోల్ బంక్ ఓనర్ ను తాము రూ.5 లక్షలు డిమాండ్ చేశామని ప్రతిపక్షాలు నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. బీసీ వర్గానికి చెందిన వ్యక్తి ఎమ్మెల్యే కావడం ప్రతిపక్షాలకు మింగుడు పడడం లేదని, ఓర్వలేకే నిరాధారమైన ఆరోపణలు చేస్తూ బురదజల్లే పనులకు పూనుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులే టార్గెట్ గా బీఆర్ఎస్, బీజేపీ నాయకులు లోపాయికారి ఒప్పందం చేసుకుని కుట్రకు తెరలేపాయన్నారు. నిజంగా ప్రతిపక్షాల దగ్గర ఆధారాలు ఉంటే ఎందుకు బహిర్గతం చేయడం లేదని ప్రశ్నించారు. తాము ఎలాంటి వసూళ్లకు పాల్పడలేదని, ప్రతిపక్ష నాయకులు కావాలనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై తాము బహిరంగ చర్చకు సిద్ధమని, దమ్ముంటే బీఆర్ఎస్, బీజేపీ నాయకులు బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బందారపు బిక్షపతి, పట్టణ మాజీ అధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్ గౌడ్, జిల్లా నాయకుడు సుడుగు శ్రీనివాస్ రెడ్డి, కోఆప్షన్ మాజీ సభ్యుడు సలీం, సీనియర్ నాయకులు రాజేష్, శేఖర్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ గౌడ్, మండల నాయకుడు కోల కృష్ణ గౌడ్ తదితరులు ఉన్నారు.

